క్లుప్తంగా

ప్రశ్నిస్తే హక్కులు సాధ్యం

ఒంగోలు టౌన్: హక్కుల గురించి అవగాహన కల్పించుకుని సంబంధిత వ్యక్తులను, సంస్థలను ప్రశ్నించినప్పుడే బాలలు తమ హక్కులను పొందగలుగుతారని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి తెలిపారు. మంగళవారం స్థానిక ఎల్బీజీ భవన్‌లో పారా సంస్థ ఏర్పాటు చేసిన మానవ హక్కుల సంఘం సభ్యులకు బాలల హక్కుల రక్షణ అనే అంశం పై అధికారులతో జరిపిన ముఖాముఖి చర్చలో ఆమె పాల్గొన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, డ్రాపౌట్స్, లింగ వివక్ష సంబంధించి మానవ హక్కుల సంఘం సభ్యులు అడిగిన పలు సందేహాలకు ఆమె నివృత్తి చేశారు. పాఠశాలలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో, తోటి వారికె వరికైనా ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే కమిషన్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. అంగన్‌వాడీ ద్వారా బాలబాలికలు, గర్భిణులు, కిశోర బాలికలు అనేక సేవలు పొందుతన్నారని రూరల్ సీడీపీఓ మల్లేశ్వరి వివరించారు. అంగన్‌వాడీ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖాముఖి చర్చలో సూపర్‌వైజర్ బి.సుశీలా దేవి, కె.ఆదిలక్ష్మి, ఎస్.స్పందన, పారా సమన్వయకర్త ఎస్.అంబేడ్కర్, టి.రమేష్, మోహతాబ్, సులోచన, పి.వి.ఆర్ బాలికల ఉన్నత పాఠశాల, హెచ్‌సీఎం ఉన్నత పాఠశాల, సెయింట్ థెరిసా ఉన్నత పాఠశాలలకు చెందిన మానవ హక్కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎం సేవలు స్ఫూర్తిదాయకం

కొత్తపట్నం: పీహెచ్ పరిధిలోని మోటుమాల సబ్‌సెంటర్‌లో పని చేసిన ఏఎన్‌ఎం సప్పరపు రేణుకాదేవిని డిప్యూటీ డీఎంహెచ్‌వో మాధవిలత, ఎంపీడీవో పి.సుజాత, డాక్టర్ వైష్ణవి, వైద్య సిబ్బంది మంగళవారం సన్మానించారు. మోటుమాల ఏఎన్‌ఎంగా పనిచేస్తూ పెద్దచేర్లోపల్లికి సూపర్‌వైజర్‌గా ప్రమోషన్ మీద వెళ్లారు. ఈ సందర్భంగా పీహెచ్ సెంటర్‌లో జరిగిన సన్మానంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం, రికార్డులు సక్రమంగా రాయించి మంచి పేరు తెచ్చుకుందని కొనియాడారు. యూడీసీ, జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు కూచిపూడి శరత్, ఏఎస్‌ఎం వెంకటేశ్వరమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలి



మోటుమాల కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రమేష్

కొత్తపట్నం: విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలని డీఈవో పిల్లి రమేష్ అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగళవారం స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. నాడు-నేడు ద్వారా జరుగుతున్న పనులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోటుమాల కేజీబీవీ తనిఖీ చేశారు. క్లాస్ రూములకెళ్లి విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలు మీకు అందుతున్నాయా అరా తీశారు. ఇటీవల ఇచ్చిన ట్యాబ్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ ట్యాబ్‌ల డేటాను అప్‌లోడ్ చేయటం లేదని, ఎప్పటి కప్పుడు అప్‌లోడ్ చేయాలని కోరారు. కేజీబీవీలో మొదటి ఫేజ్‌లో రూ.24 లక్షలు చేయగా, రెండో ఫేజ్‌లో రూ.18 లక్షలు అదనపు గదులను పరిశీలించారు. నాణ్యతమైన మెటీరియల్‌తో నిర్మించాలని ఆదేశించారు. డిప్యూటీ ఈవో ఏ.రోజారాణి, ఎంఈవో అజయ్‌బాబు, హెచ్‌ఎం పాలేటి సుబ్బారావు, ఎస్‌వో వి.అరుణ పాల్గొన్నారు.

జ్వాలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు

తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడు జ్వాలాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఆలయంలో ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. మాధవస్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ పులి అంజిరెడ్డి దంపతులు సింహ వాహనం, పులి వెంకటేశ్వరరెడ్డి, శిరీష దంపతులు బహూకరించిన త్రిశూలం, గ్రంథపల్లి దశరథరామయ్య, ఆయన ధర్మపత్ని కౌసల్య బహూకరించిన బలిపీఠంను వేదపండితులు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. హోమాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉప సర్పంచి పులి ప్రసాద్‌రెడ్డి, గ్రామ పెద్దలు యోగిరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

త్రిశూలేశ్వర అలంకారంలో స్వామివారు

పొదిలి రూరల్: మహాశివరాత్రి సందర్భంగా పొదిలిలో జరుగుతున్న పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నాలుగో రోజు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం అశ్వ వాహనంపై త్రిశూలేశ్వర అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంపార్వతీ పరమేశ్వరిని ఉత్సవ మూర్తులను పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి పొదిలి పురవీధుల్లో ఊరేగించారు. ఉభయదాతలు శింగంశెట్టి శేషయ్య, వందవాసి అనంతలక్ష్మి, బొగ్గవరపు వెంకటసుబ్బారావులు ప్రత్యేక పూజలు చేసి తమ మెక్కులు తీర్చుకున్నారు. అనంతరం నైవేద్యాలు చెల్లించి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



కాలువల్లో మురుగు తీయిస్తున్న ఒంగోలు నగర కమిషనర్ వెంకటేశ్వరరావు



పోతురాజుపాలెం వార్డు సచివాలయంలో మాట్లాడుతున్న కమిషనర్

- మేస్త్రీకి మెమో జారీ
- పనులను పర్యవేక్షించిన నగర కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: నగరంలో పారిశుద్ధ్యం విషయంలో కార్మికులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ మేరకు కమిషనర్ నగరంలోని పోతురాజు పాలెం సచివాలయ పరిధిలో మంగళవారం పర్యటించారు. స్వయంగా పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించారు. సచివాలయం పరిధిలో పారిశుద్ధ్యం, మురుగు కాలువలు శుభ్రంగా లేకపోవటం, రోడ్లు అపరిశుభ్రంగా ఉండటంపై ఆ ఏరియా పారిశుద్ధ్య మేస్త్రీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శానిటరీ మేస్త్రీకి మెమో జారీ చేయాలని పారిశుద్ధ్యం సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పకుండా చేయాలన్నారు. అదేవిధంగా సచివాలయం పరిధిలో నిల్వున్న మురుగునీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ శ్రీరాం నాగభూషణం, శానిటరీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన ఉండాలి

ఒంగోలు సబర్బన్: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం 16వ డివిజన్ పరిధిలోని బాలాజీరావు పేట హైస్కూలును సందర్శించారు. విద్యార్థులకు జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా అవగాహన కల్పించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా తడి, పొడి, హానికారక చెత్తల గురించి తెలుసుకోవాలన్నారు. మూడు రంగుల బుట్టలను నగరంలో ప్రతి ఇంటికి అందించామన్నారు. కొత్తమామిడిపాలెంలో గల వర్మీ కంపోస్టులకు, విండ్రో కంపోస్ట్ పద్ధతిలో సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు తక్కువ ధరకు అందిస్తున్నామని వెల్లడించారు. పొడి చెత్తను కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలోగల మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌కు తరలించి వాటిని గాజు, ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కి పంపుతామని పేర్కొన్నారు. 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరాం నాగభూషణం, హెచ్‌ఎం రఘురాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పన్నులు వసూలు వేగవంతం చేయాలి

పన్నుల వసూలును వేగవంతం చేయాలని బాలాజీరావు పేట వార్డు సచివాలయ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. బాలాజీరావు పేట వార్డు సచివాలయం పరిధిలో పర్యటించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.





అంకమ్మతల్లి కొలుపులో కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

వేడుకగా అంకమ్మతల్లి కొలుపులు

రాజుపాలెం (కొత్తపట్నం): ఈ నెల11 నుంచి అంకమ్మతల్లి కొలుపులు ఘనంగా జరుగుతున్నాయి. గజ్జల కొలుపులు, పుట్టాని పెట్టడం, పుట్టమాతీ మైలి, అమ్మవారి ఊరేగింపు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. కొలుపు చివరి రోజున ఒంగోలు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ముందుగా రాజుపాలెం పొలిమేర దగ్గర నుంచి బస్టాండ్ వరకు ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుంచి అంకమ్మ తల్లి గుడి వరకు మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చిన బాలినేని.. పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, కుప్పం ప్రసాద్, గొర్రెపాటి శ్రీను, సర్పంచ్ కొండూరి గోవింద్, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుపతి స్వామి కుటుంబ సభ్యులకు పరామర్శ



తిరుపతిస్వామి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

గుమళ్లపాలెం (కొత్తపట్నం): వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బలగాని తిరుపతిస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆపార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. గ్రామానికి ఎప్పుడు బాలినేని వస్తే ఆయన వెంటే ఉండేవాడు. దీంతో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి కుమారులు రామకృష్ణ, వెంకటకృష్ణ, సోదర్లు శ్రీను, సుధాకర్‌ను పరామర్శించారు.

కేంద్ర బడ్జెట్ దేశ ముఖచిత్రానికి దర్పణం



మహిళా మోర్చా నాయకురాలు సాధినేని యామినీశర్మ

ఒంగోలు: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ముఖచిత్రాన్ని మార్చే బడ్జెట్ అని బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు సాధినేని యామినీ శర్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు బడ్జెట్‌పై బోధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఒక్కో ప్రతిభ ఉంటుందన్నారు. విద్యార్థులు ఉద్యోగ ప్రయత్నాల్లో లేక ప్రత్యేక ప్రతిభతో పరిశ్రమలు ప్రారంభించాలంటే అందుకు తగిన పరిస్థితులు, తగిన సంపద ఉండాలన్నారు. భవిష్యత్తులో మీరు అలాంటి స్థితికి చేరడానికి తగిన సదుపాయాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మొన్నటి బడ్జెట్‌లో పొందుపరిచారని పేర్కొన్నారు. సమస్యకు సమాధానం వెతకడమే స్టార్టప్ అన్నారు. భారత భవిష్యత్తును అభివృద్ధి వైపుగా రూపాంతరం చెందించగలిగిన బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని అభివర్ణించారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు, ఇష్టమైన శాస్త్రాన్ని అభ్యసించేందుకు వీలుగా ప్రతి ప్రాంతీయ భాషలో ఏర్పాటు చేశారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సెగ్గెం శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి వెంకట కృష్ణారెడ్డి, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన జిల్లా ఇన్‌ఛార్జి బొద్దులూరి ఆంజనేయులు

పాల ఉత్పత్తి పెంపొందించాలి



దాణామృతాన్ని అందిస్తున్న జేడీ బేబిరాణి



సర్వేరెడ్డిపాలెంలో మాట్లాడుతున్న డాక్టర్ వాణి

ఒంగోలు రూరల్: పరిశుభ్రమైన పాలు పశుపోషకులు ఉత్పత్తి చేయాలని జాయింట్ డైరెక్టర్ బేబి రాణి అన్నారు. వలేటివారిపాలెంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుపోషకులకు పశు విజ్ఞాన బడి అసిస్టెంట్ డైరెక్టర్ బి. బసవశంఖరరావు మంగళవారం నిర్వహించారు. జేడీ బేబిరాణి మాట్లాడుతూ నాణ్యమైన పశుగ్రాసం వల్ల పరిశుభ్రమైన పాలు వస్తాయన్నారు. పాల ఉత్పత్తి పెంపొదించడంపై దృష్టి సారించాలన్నారు. ఏడీ బసవశంఖరరావు, ఉలిచి పశు వైద్యాధికారి ప్రతిమ, లైవ్ స్టాక్ ఆఫీసర్ కె.లక్ష్మయ్య, పశువైద్య సహాయకులు షేక్ జుబీర్ పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: మండలంలోని హెల్త్ మేళా సందర్భంగా పలు గ్రామాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆరోగ్యంపై తీసుకోవల్సిన చర్యల గురించి



వలేటివారిపాలెంలో కార్యక్రమాన్ని సందర్శించిన జేడీ బేబిరాణి

మేళాలో వివరించారు. సర్వేరెడ్డిపాలెంలో మండల వైద్యాధికారి ఎస్.వాణి మాట్లాడుతూ ఆజాదికా మహోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేసిందని ఇందులో భాగంగానే ప్రతి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్‌లు నిర్మాణంలో ఉన్నాయని ప్రభుత్వ ఏఎస్‌ఎంలు, సచివాలయ ఏఎస్‌ఎంల ద్వారా వైద్య సేవలు ఏ విధంగా పొందాలన్న అంశంపై మాట్లాడారు. తొలుత సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి రాంమోహన్‌రావు, 108 సేవలు, టిలి సేవలపై మాట్లాడారు. వలేటివారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జేడీ బేబిరాణి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలపై తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. కార్యదర్శి రంగారెడ్డి, ఏఎస్‌ఎంలు భారతి, కృష్ణవేణి తొలుత సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. కరవదిలో పీహెచ్‌సీ డాక్టర్ సుందర్‌ప్రసాద్ హెల్త్ మేళా ర్యాలీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైద్య ఆరోగ్యం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గూర్చి సభలో వివరించారు. కార్యదర్శి పూర్ణచంద్రరావు, హెచ్‌ఎస్ అజితా, ఎస్.ఎస్‌లు జ్యోతి, భాను, విక్టోరియా ఎం

జవాన్ల త్యాగం వెలకట్టలేనిది

చీరాల అర్బన్: ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్ల త్యాగాలు మరువలేమని ఎన్‌సీసీ అధికారులు, వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ అన్నారు. పూల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్లకు 23 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడెట్లు ఘన నివాళులర్పించారు. పట్టణంలోని మసీదు సెంటర్ నుంచి గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా ఎన్‌సీసీ క్యాడెట్లు, పట్టణ పోలీసులు కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్లో అమర వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. పూల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్లు పోరాటాలను అందరు పుణికిపుచ్చుకోవాలని, ఉగ్రవాదుల దాడిలో అమలరులైన వారికి ప్రతి ఒక్కరూ సంతాపం తెలన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి ఎం.రాజేష్‌బాబు, పోలీసులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

మద్దిపాడు: స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది కేవై జీహెచ్ స్కూల్ విద్యార్థులతో కలిసి డాక్టర్లు మానస, ఆనందమోహన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు మాట్లాడుతూ క్యాన్సర్‌కు మూల కారణం ధూమపానం, మద్యపానాలేనన్నారు. వాటిని విడిచి వేయడం వలన జీవితాన్ని ఆరోగ్యవంతంగా గడప వచ్చని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధికి చికిత్స ఉన్నప్పటికీ, అత్యంత ఖర్చుతో కూడుకున్నదన్నారు. క్యాన్సర్ మహమ్మారిని పారదోలాలంటే యువత పొగాకు ఉత్పత్తుల వాడకం, మద్యపానంకు దూరంగా ఉండాలని కోరారు. ఆజాదీకా అమృత్ దినోత్సవ్‌లో భాగంగా ప్రతినెలా 14వ తేదీన సామాజిక పరమైన అంశాల పై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైకిళ్ల ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. సీహెచ్‌ఓ పి. లలితమ్మ, పీహెచ్‌ఎన్ రజిత కుమారి, హెచ్‌ఈఓ వెంకారెడ్డి సూపర్‌వైజర్లు బాలకోటయ్య



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు

నాగేశ్వరరావు పద్మ పద్మావతి హౌస్ సర్జన్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎస్‌ఎంలు ఆశా వర్కర్లు, ఎంఎస్ఆర్ క్యాన్సర్ ఆసుపత్రి పీఆర్‌ఓ వి. వెంకట్రావు మెహర్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

కొత్తపట్నం: నులి పురుగులు, క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ వైష్ణవి అన్నారు. నులి పురుగులు, క్యాన్సర్ నిర్మూలనపై మంగళవారం సైకిల్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా మంగళవారం అధికారులు సైకిల్ తొక్కుకుంటూ పీహెచ్ సెంటర్ నుంచి బస్టాండ్ కూడలి వరకు సైక్లోథాన్, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ ఇలా సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాక రోగాల సమస్యలు తలెత్తవన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలన్నారు. ఎంపీడీవో పి.సుజాత మాట్లాడుతూ ప్రతి నెల 1 నుంచి 5 వరకు నిక్షన్ పోషణ అభియాన్ గురించి టెలి కాన్ఫరెన్స్‌లో అవగాహ కల్పించాలన్నారు. క్యాన్సర్ గురించి అవగాహన పెంచుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సీహెచ్‌వో ఓంకార్, యూడీసీ శరత్, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్కాట్ మాష్టర్ శేషారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో సుజాత, డాక్టర్ వైష్ణవి, వైద్య సిబ్బంది

దళితజాతి ఆణిముత్యం దామోదరం సంజీవయ్య

ఒంగోలు టౌన్: రాష్ట్రానికి ఎనలేని సేవలు చేసిన మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు అన్నారు. స్థానిక సీవీఎన్ రీడింగ్ రూంలో మంగళవారం దామోదరం సంజీవయ్య శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ గాజులదిన్నె, వంశధార, పులిచింతల ప్రాజెక్టులు నిర్మించి లక్షలాది బంజరు భూములను బంగారు భూములుగా చేసిన ఘనత దామోదరం సంజీవయ్యకు దక్కుతుందని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబు అన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, అవినీతి నిరోధక శాఖ, లా కమిషన్ వంటివి



దామోదరం సంజీవయ్యకు నివాళి అర్పిస్తున్న నాగినేని మెమోరియల్స్

ఏర్పాటు చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడన్నారు. అనతికాలంలోనే అసమాన నాయకుడిగా పేరొందారని వైఖానస ఆగమ పండితులు పరాంకుశం కేశవాచార్యులన్నారు. కసుమాల రాఘవులు సభకు అధ్యక్షత వహించారు. ఎం.శాంతారావు, డా.సంత వేలూరి కోటేశ్వరరావు, ఐనంపూడి నరసింహరావు, జాలాది మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనాగభైరవ విద్యార్థుల వీడ్కోలు వేడుక



జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో డీఎస్పీ

ఒంగోలు: స్థానిక అంబేడ్కర్ భవన్‌లో శ్రీనాగభైరవ జూనియర్ కాలేజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఒంగోలు డీఎస్పీ నాగరాజు పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న విద్యా సంస్థ నాగభైరవ అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి విద్యను స్వీకరించి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యా సంస్థ అధినేత నాగభైరవ వీరబాబు మాట్లాడుతూ మంచి విద్యను అందిస్తున్నామని, ఇటీవల జేఈఈ మెయిన్స్‌లో 8 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. అనంతరం విద్యార్థులకు డీఎస్పీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ విజయ సాధనలో సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ సుధాకర్, ఎలిజబెత్, బాలు, ఫణి తదితరులు పర్యవేక్షించారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

భక్తులకు అసౌకర్యం కలుగకూడదు

చినగంజాం: శివరాత్రి తిరుణాళ్లలో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించుకోవాలని చీరాల డీఎస్పీ పీ శ్రీకాంత్ సూచించారు. మంగళవారం మండల పరిధిలో శివరాత్రి తిరుణాళ్ల నిర్వహించే బాలకోటేశ్వర దేవస్థానం, రామకోటేశ్వర దేవస్థానం కమిటీలతో ఆయన పీస్ కమిటీ సమావేశం ఎస్సై కట్టా అనుక్ అధ్యక్షతన నిర్వహించారు. ఆలయ కమిటీలతో ఆయన మాట్లాడుతూ క్యూలైన్‌లు, తాగునీటి సౌకర్యం, ఎండ తీవ్రత తగలకుండా షామియానాలు వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అడ్డంకి లేకుండా ప్రత్యేక పార్కింగ్, వాహనాలకు, భక్తులకు ఇన్, ఔట్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఎండ వేడిమి కారణంగా భక్తులకు వచ్చే డీహైడ్రేషన్ ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలని



మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు

సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్ విజయభాస్కర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, రెండు ఆలయాల కమిటీ సభ్యులు టీఎస్సార్ ఆంజనేయులు, ఎన్ రామిరెడ్డి, టీ సీతారామయ్య, రామకృష్ణారెడ్డి, ఏసీబీ సీఐ టీ శ్రీనివాసరావు, రిటైర్డ్ పోలీస్ ఇంజనీర్ పీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.